

# కవులకది త్రివేణి సంగమం

నువ్వొక పచ్చని చెట్టయితే
పిట్టలు వాటంతట అవే వచ్చి వాలేను...!



యాకూబ్



**కవి కలం..**
కన్నీళ్లకు ధైర్యాన్నిస్తుంది...
చెదిరిన మనస్సుకు సాంత్వన కలిగిస్తుంది.
విప్పారే ఊహకు రెక్కలనిస్తుంది...
కొత్త సృష్టిని స్వప్నిస్తుంది.
బతుకు భయాన్ని పోగొడుతుంది...
ఆశల సౌధానికి సొంతదారును చేస్తుంది.

ఇలాంటి కలాలను, వాటిని కదిలించే కవులను కలుసుకోవాలంటే 'కవి సంగమా'నికి వెళ్లాలి. ఫేస్‌బుక్ వేదికగా వారు చేసే అక్షరపూజలో భాగస్వాములవ్వాలి.

అనకాపల్లి కుర్రాడో కవిత రాస్తాడు. అమెరికా అబ్బాయి స్పందిస్తాడు. విశాఖ వనిత ఓ అక్షర శరం సంధిస్తుంది. భాగ్యనగరపు ఆడపడుచు దానికి మరింత పదును పెడుతుంది. సరిహద్దుల్లేని కవి సంగమమది. గట్టుకు కట్టుబడకుండా సాగే కవితా ప్రవాహమది. అదే... ఫేస్‌బుక్ 'కవి సంగమం'. తెలుగు కవిత్వమంటే ఇష్టపడే వాళ్లు, అభిమానించే వాళ్లు, పిచ్చిగా ప్రేమించే వాళ్లకది త్రివేణి సంగమం.

అంతర్జాల ప్రపంచంలో ఫేస్‌బుక్ సంచలనం గురించి తెలియని వారుండరు. సరదా సందేశాలకే కాదు సామాజిక రుగ్మతలపై గళమెత్తే చైతన్యానికీ అది వేదిక. ఈజిప్టులో విప్లవాగ్నులు రగిల్చినా, ఢిల్లీ 'నిర్భయ' కోసం యువతరాన్ని కదిలించినా దానికే చెల్లింది. అలాంటి స్వేచ్ఛా గళ ప్రపంచంలో తమదైన కవనాన్ని గానం చేస్తున్నారు వందల మంది తెలుగు వారు. 'కవి సంగమం' పేరిట ఒక బృందంలా ఏర్పడి (ఫేస్‌బుక్ గ్రూప్) కవితా సేద్యం సాగిస్తున్నారు.

నా మాటలు సాటువుల సందళ్లు
సామెతల సందిళ్లు
నా పాటలు సెమట పూల పందిళ్లు
చలిమంటల కుందిళ్లు
....
మట్టి గుండెచప్పుడు నా భాష
మర్మమెరగని మోటుదనం నా యాస
యాస నా నేల శ్వాస
....

ఉత్తరాంధ్ర మట్టిబిడ్డ గంటేడ గౌరునాయుడు అక్షరాల్లోని మట్టివాసనలు మదిని పులకరింపజేస్తాయి.

చెమ్మెక్కిన సిరా చుక్క
సంద్రమై పొంగగలదు. సరిహద్దులు
దాటగలదు
.....
పదునెక్కిన సిరా చుక్క
కొడవలై మెరవగలదు. కుతంత్రాన్ని
కోయగలదు.
......

నాలుగు చుక్కలు నువ్వు కూడా చిందించు అంటూ కిరణ్ గాలి రాసిన ఈ అక్షరాల్లో ఆవేశం అనంతం.

కొన్ని పసి బంధాలు
అమ్మానాన్నలను ఫొటోలలో చూస్తూ
తప్పక పంచుతున్న బంధువుల ప్రేమలో
మాటలకో చేతలకో గాయాలైతే
కన్నీళ్లతో కడుక్కొంటూ సర్దుకుంటున్నాయి
......

గద్వాల వాసి చాంద్ ఉస్మాన్ మాటల్లోని ఆవేదనను అర్థం చేసుకున్న వారు విధివంచితులైన అనాథ పిల్లలను

అపూరూపంగా చూసుకోరూ!

ఇవన్నీ కూడా కవి సంగమంలో పురుడుపోసుకున్న కవితలే. ఇంతటి బరువైన అక్షరాల కూర్పులే కాదు మనసులను చక్కిలిగిలి పెట్టే చక్కటి పదాలూ ఈ ఫేస్‌బుక్ 'గోడ'పై కనిపిస్తాయి.

కవి సంగమం వేదికగా రాతలో కొత్త ప్రయోగాలూ జరుగుతుంటాయి. ఖమ్మానికి చెందిన శ్రీనివాసు గద్దపాటి సృజించిన ఈ హైకూను చూడండి. గిరిజనుల వెతలను నాలుగు మాటల్లో ప్రభావవంతంగా చెప్పారాయన.

పొమ్మనలేక
పొగబెడుతున్నారు
పాపం కొండోడు!

అలాగే, సుదర్శన్ 'సుప్రపిక్కలు' కూడా అల్ప పదాల్లో అనల్పార్థ రచనకు ఉదాహరణగా ఉంటాయి.

ఆడపిల్లను పుట్టనివ్వండి...
రాయిని ఆడది చేసే రాముడెవడూ
లేడు...!

కవిత్వానికి యువత దూరమవుతోందని, సాహితీ వేదికలపై 20 - 30 ఏళ్ల మధ్యలోని వారెవరూ కనిపించట్లేదన్న అపవాదును తొలగించేందుకు కవి యాకూబ్ మదిలో మెదిలిన ఆలోచన నుంచే 'కవి సంగమం' పుట్టింది. కిందటేడాది ఫిబ్రవరి 9వ తేదీన ప్రారంభించిన ఈ ఫేస్‌బుక్ బృందంలో ఇప్పుడు 1200 మందికి పైగా సభ్యులున్నారు. ఆర్థికంగా ఏమాత్రం స్థిరపడని యువతరానికి పుస్తక ప్రచురణ చాలా భారమైన విషయం. అందుకే ఫేస్‌బుక్‌లోని 'తక్షణ ప్రచురణ' సదుపాయంపై దృష్టి పెట్టి ఈ బృందం ప్రారంభమైంది. కవులను, కవిత్వాన్నీ ఒక దగ్గరకు చేర్చే ప్రయత్నం కాబట్టి దీనికి 'కవి సంగమం' అని నామకరణం చేశారు. భిన్న వాదాలుండవచ్చు, విభిన్న భావజాలాలు ఉండవచ్చు కానీ దానిని వ్యక్తీకరించేటప్పుడు మాత్రం కవిత్వపు వాసన ఉండాలి. వ్యక్తీకరణలో ప్రత్యేకతను అలవరచుకోవాలి అనే ఆశయాన్ని చెప్పేందుకు 'కవిత్వం కావాలి కవిత్వం' అనే ఏక వాక్య ఎజెండాని ఉపశీర్షికగా ఎన్నుకున్నారు.

అంతర్జాల గ్రూపుల్లో కవిత్వం అంటే తోచింది రాసేస్తారు, శ్రద్ధగా రాయరు అనేవి అపవాదులు. ఈ రోజు ఇక్కడ రాసిన వారు రేపెక్కడ రాస్తారో అన్న సందిగ్ధాలు. రాస్తున్న వారి ధోరణుల్లో ఏ ఇద్దరి పాఠశాల ఒకటి కాకపోవడం లాంటి ఇబ్బందులు. అయినా... త్వరత్వరగా పాఠకులకు అందుబాటులోకి రావడమనే సానుకూల అంశాన్ని సాధనంగా మలచుకుని 'కవి సంగమం' దినదిన ప్రవర్ధమాన మవుతోంది. యునికోడ్ తెలుగు అక్షరాల్లోకి కవిత్వాన్ని ఒద్దికగా ఒంపేసి 'కవి సంగమం' బృందానికి వడ్డించే ఔత్సాహిక కవులకు... 'రుచి'ని వెంటనే చెప్పేసే మిత్రులు కోకొల్లలు. ఎక్కడో ఖమ్మం నుంచి ఒక కవిత పోస్టు అయితే దానికి బ్రూనే నుంచి ఓ లైక్ వచ్చేస్తుంది. వైజాగ్ నుంచి వ్యాఖ్య వస్తుంది. వ్యాఖ్యలపై ప్రతివ్యాఖ్యలు వస్తాయి. ఇదంతా కళ్లముందే కొన్ని నిమిషాల వ్యవధిలోనే. కవికి/ రచయితకు స్నాతకోత్తర సన్మానం చేయించుకున్న సంతృప్తి కలుగుతుంది. అదే సమయంలో... కొందరు సీనియర్ కవులు కవిత్వపు మెలకువలను బోధించేందుకు ఫేస్‌బుక్ గోడనే నల్లబల్లగా ఉపయోగిస్తారు. పులికొండ సుబ్బాచారి లాంటి పెద్దలూ సూచనలందిస్తారు. అందరూ పక్కపక్కనే కూర్చొని మాట్లాడుకున్నంత వెసులుబాటుతో ఒకరితో ఒకరు సంభాషించుకుంటారు. బహుశా అదే రచయిత పుస్తకాన్ని చదివేప్పుడు కూడా ఇలా ప్రశ్నలు అడిగే అవకాశం ఉండదేమో. మరోపక్క తెలుగు అక్షరాలను ఎలా పోస్టు చేయాలి, పోస్టు తాలూకూ యూఆర్‌ఎల్‌ను ఎలా కాపీ చేసుకుని తిరిగి ఉపయోగించుకోవాలి వంటి సాంకేతిక సలహాలను వేరెవరో చెబుతుంటారు. రచనారంగంలో పట్టు ఉండి సాంకేతికంగా ఇప్పుడిప్పుడే తొలి అడుగులు వేస్తున్న వారికి ఇవి ఉపయోగపడతాయి. శ్రీశ్రీ కంఠస్వరంతోనే వారి కవిత్వం ఉన్న యూట్యూబ్ వీడియోను ఒకరు బృందానికి చూపిస్తారు. ఉచ్చారణలోని నైపుణ్యం గురించి ఇంకొకరు వివరిస్తారు. అది ఎదిగే కవికి ఉత్తేజాన్ని కలిగించే పాఠంగా పనికొస్తుంది. అరుదైన చిత్రాలూ, గొప్ప పుస్తకాలూ వాటి వెనుక జరిగిన కృషిని వివరిస్తూ, వాటిని లింకుగా ఇదే గ్రూపు గోడలపై సందర్భానుగుణంగా మెరుస్తుంటాయి. అప్పుడప్పుడూ వాదనలూ, వ్యతిరేకతలూ, నచ్చకపోవటాలూ అన్నీ ఉంటాయి. ఆత్మీయ దారంగానే అవన్నీ అల్లుకునే ఉంటాయి. అందుకే చాలామంది సీనియర్ కవులు కూడా చెప్తారు... సాయంత్రంకల్లా ఈ గ్రూపులోకి ఒకసారి వచ్చి పలకరించకపోతే ఏదో కోల్పోయినట్లు ఉంటోందని. అది కేవలం కంప్యూటరు ముందు కూర్చున్నట్లు కాకుండా

పచ్చని చెట్టు ఒకటుంటే పిట్టలు వాటికవే వచ్చి వాలుతాయి. కవిత్వాన్ని ప్రచురించే చోటు ఒకటుంటే కవిత్వమూ దానికదే వచ్చి చేరుతుంది. పత్రికల్లో సాహిత్యానికి అంతగా చోటు ఉండదు. స్పందనా వెంటనే తెలీదు. పత్రిక ఒక కవిత ప్రచురిస్తే తొంభై తొమ్మిది కవితలు తమవంతు కోసం ఎదురు చూస్తుంటాయి. మరి కవులు తమ భావోద్వేగాన్ని కాగితమ్మీద కవిత్వంగా పరుచుకున్నాక నలుగురితో పంచుకోవడమెలా..?

సరిగ్గా ఈ అవసరమే ఓ 'కవిసంగమ'మై ఫేస్‌బుక్‌లో సందడి చేస్తోంది.

**కవి సంగమ ముత్యాలు**

గద్దలొస్తున్నాయి, పారిపోండి
ఇవి కోళ్లు తినే గద్దలు కాదు
భూములు తినే గద్దలు
దాచి పెట్టుకోండి
మీ భూములన్నీ
ఏ సెజ్ గంప కిందో,
వీటి చూపు చాలా పెద్దది
ఎక్కడ దాక్కున్నా పట్టేస్తాయి
నీ కడుపు కొట్టేస్తాయి
అందుకే దాపెట్టుకో
సెజ్ కింద కాకపోతే కనీసం
శ్మశానం కిందైనా
చచ్చాక కాల్చటం కోసం
మిగులుస్తున్నారు ఊరికి ఉత్తరాన
ఆరడుగులు
అది కూడా నీ మీద ప్రేమతో కాదు
దెయ్యం అనే భయంతో

**- మోహన్ రావిపాటి**






పరిచయస్తులు, స్నేహితులూ, కుటుంబ సభ్యుల మధ్య కూర్చున్న అనుభూతిని కోల్పోకూడదనే తపన.

**భద్రంగా బ్లాగులోకి**

గ్రూపులో రాసుకునే రాతలకు కాలపరిమితి ఉంటుంది. కొన్ని రోజుల తర్వాత వాటిని మళ్లీ వెతకాలంటే ఇబ్బంది తప్పదు. అదే ఒకే కవివి వరుసగా కావాలంటే మరీ కష్టం. అందుకే, ఫేస్‌బుక్‌లో కవులు ప్రచురించుకున్న కవితలను మళ్లీ వేరుగా మరో బ్లాగులోకి తరలిస్తున్నారు. అది మరింత విస్తృతమై 'కవిసంగమం.కాం' పేరుతో ఇ-పత్రిక రూపంలోకి మారింది. దీనిలో ప్రముఖుల రచనలను శీర్షికలుగా చేర్చుతూ మరింత నిండుదనాన్నీ సమగ్రతనూ చేకూర్చారు.

**దూరాలు చెరిగాయి**

ఎప్పుడూ అంతర్జాలంలోనే ముచ్చట్లు చెప్పుకునే ఈ బృందసభ్యులు... ఒకసారి నిజంగానే కలుసుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచనతో ఆగస్టు 15, 2012న హైదరాబాద్ ఇఫ్లూ విశ్వవిద్యాలయంలో సమావేశమయ్యారు. అప్పటికే పుస్తకాలు ప్రచురించుకున్న వారు, అప్పుడప్పుడూ పత్రికల్లో రాసేవారూ, కేవలం 'కవి సంగమం' నుంచే కవులుగా ఎదిగినవారు అందరూ తమ కవితలను అక్కడ వినిపించారు. ఈ కార్యక్రమానికి బెంగాలీ కవి సుబోధ్ సర్కార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమావేశం తర్వాత బృంద సభ్యుల మధ్య చనువు పెరిగింది. కవిత్వం రాయటం, కవిత్వంపై చర్చించటం మరింతగా పెరిగాయి.

ప్రసిద్ధ కవుల నుంచి స్ఫూర్తిని పొందేందుకు తమిళ అక్షర హాలికుడు చేరన్ రుద్రమూర్తిని ఆహ్వానించి మలి సమావేశాన్ని నిర్వహించారు. అతిథి నుంచి కవిత్వపు నైపుణ్యాన్నే కాకుండా సమకాలీన సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై స్పందించేందుకు కలానికి ఎంత పదునుండాలో అర్థం చేసుకున్నారు. ఈ స్ఫూర్తితోనే అప్పుడప్పుడూ కాకుండా క్రమం తప్పకుండా కలుసుకోవాలనే కొత్త విధానానికి తెర లేచింది. దానిలో భాగంగానే లామకాన్ సమావేశాలు ప్రారంభమయ్యాయి.

**నెలనెలా సమావేశం**

రాసింది జనానికి వినిపించే సత్తా కవిలో పెరగాలనే తపనతో కవి సంగమం ఓ

**కవి సంగమ ముత్యాలు**

పదో తరగతిలో
నీకిద్దామని రాసిన ప్రేమలేఖ
మొన్న మన నానిగాడు
చించేసేవరకూ
నా పుస్తకాల్లోనే...
అప్పటి
భయాన్ని ప్రేమగా కప్పుకుని...

గుర్తుందా
వృత్తలేఖినితో గీసినట్లుండే కళ్లింత
చేసుకుని
రెండు జడల్నీ చేతులతో వెనక్కి
నెట్టుకుంటూ నువ్
నన్నెలా పిలిచేదానివో.

**- డా॥ వంశీధర్‌రెడ్డి**



**తృప్తి**

అనుకూల వతియైన
ఆడదానితో
తీసిన కునుకు
ఆల్చిప్పలో పడిన
స్వాతికార్తె
చినుకు



**ప్రేమ...**

అధికారానికి
లొంగనిది
ఆశలు చూసి
పొంగనిది
ఆప్యాయతకు
నది
అదే ప్రేమను
మహానది!!

వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. అదే 'లామకాన్ సిరీస్'. ముగ్గురు యువ కవులు... అందులో ఒకరు తప్పనిసరిగా కవయిత్రి, వారికి తోడు మరో ఇద్దరు సీనియర్ కవులు... వీరితో ప్రతి నెలా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ లామకాన్‌లో వేదిక ఏర్పడుతుంది. వారి వారి కవితా గానాలతో ఓ కవిత్వపు సాయంత్రం గడుస్తుంది. మళ్లీ ఈ కార్యక్రమం ఫొటోలూ, వీడియోలూ అన్నీ గ్రూపులోకి వచ్చేస్తాయి. వేర్వేరు ఊళ్లలో ఉండి కార్యక్రమానికి హాజరు కాలేని వారికి అనుభూతులను పంచుతాయి. ఈ ఏడాది జనవరి 27న జరిగిన మొదటి కార్యక్రమానికి నగ్నముని, వసీరా లాంటి చేయితిరిగిన కవులతో యువకవులు కిరణ్ గాలి, మెర్సీ మార్గరెట్, చింతం ప్రవీణ్‌లు గళం కలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన 'సిరీస్'ల్లో నిఖిలేశ్వర్, పులిపాటి గురుస్వామి, వరవరరావు, డా॥ కాసుల లింగారెడ్డి, దేవీప్రియ, విమల, బీవీవీ ప్రసాద్, కోడూరి విజయ్‌కుమార్ లాంటి సీనియర్ కవులు పాల్గొన్నారు. వారితో క్రాంతి శ్రీనివాసరావు, జయశ్రీ నాయుడు, నందకిషోర్, యజ్ఞపాల్ రాజు, శాంతిశ్రీ, చాంద్‌ఉస్మాన్, నరేష్‌కుమార్, మిరాజ్ ఫాతిమా, అనిల్‌డాని, .సీవీ సురేష్, వనజ తాతినేని, బాలు వాకదాని లాంటి నవతరం ప్రతినిధులు వేదికను పంచుకున్నారు. ఈ సమావేశాల వల్ల అహంకారాలు ప్రేమలోకి

కవి కవిత్వం రాయటానికే కాక కవుల్ని కలవటానికి, వారి కవిత్వం వినటానికి కూడా ఇష్టపడతాడు. అందుకొక వేదిక అవసరం. ఈతరం ఆలోచనంతా నెట్, వెబ్‌సైట్, ఫేస్‌బుక్‌ల చుట్టూ తిరుగుతోంది. కాబట్టి తన ఇష్టం, ఈతరం అభీష్టం కలిపి యాకూబ్ సృష్టించిన వేదికే 'కవి సంగమం'. అన్వర్-ఉల్-ఉలూమ్ కళాశాలలో అధ్యాపకుడైనా, కవిగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర ఉన్న వారు యాకూబ్. ఖమ్మం జిల్లా రొట్టమాకు రేవు నుంచి మొదలైన యాకూబ్ కవితా ప్రస్థానం 'కవి సంగమం'తో కొత్త మలుపు తిరిగింది. చిన్నా, పెద్దా అని కాకుండా ఏ కాస్త భావసంపద ఉన్నా తన 'కవి సంగమం'లో చోటు కల్పిస్తారాయన. చక్కని వేదిక ఉన్నందున కవిత... కవితా రాలి కవిత్వ సముద్రమే కావాలి. అమ్మ భాషకు కొత్త కిరీటాలు తొడగాలి.

దూకి ఆత్మహత్య చేసుకుంటున్నాయి. అలసత్వపు లోయల్లోంచి నైపుణ్యాలు పైపైకి వస్తున్నాయి.

అక్షరాన్ని అచ్చులో చూసుకోవాలనే తపన కవిలో ఉంటుంది. అందుకే 'కవి సంగమం' సంవత్సర ప్రయాణానికి గుర్తుగా మెరుగైన కవిత్వాన్ని సంకలనంగా

**కవి సంగమ ముత్యాలు**

ఎప్పట్లానే...
రోజుని భుజానేస్కుని
రోడ్డెక్కాడు రాములు!!!
మొదలెట్టిన చోటికే
తిరిగొస్తానని తెలిసీ
నిన్నటికి దూరంగా
వెళ్లాలనే ప్రయత్నంలో
ఐస్బండిని నెట్టుకెళ్తూ

**- చైతన్య శంకర్**

తీసుకురావాలనుకున్నారు. 144 మంది కవితలను ఏరికూర్చి, కవుల సంక్షిప్త పరిచయాలతో 'కవి సంగమం 2012 కవిత్వం' పుస్తకాన్ని విడుదల చేశారు. దీని ముందుమాటలో సతీష్ చందర్ ఇలా అంటారు.. 'పదం పక్క పదం ఉంటేనే ప్రతి పదానికీ అస్తిత్వం. వెరసి అపూరపమైన కవిత్వం. అందుకే కిందకు జారిన ప్రతి మనిషికీ క్రమం తప్పకుండా కవిత్వం పట్టిద్దాం'.

అక్షరానికి అందలమేస్తూ... నవతరం ప్రతిభకు హారతిలిస్తున్న 'కవి సంగమం' లాంటి ప్రయత్నాలు మరిన్ని జరగాలి. అమ్మభాష గొప్పదనాన్ని మరింతగా చాటాలి.



**కట్టా శ్రీనివాస్,**
ఉపాధ్యాయుడు, హైదరాబాద్,
98851 33969



**మార్పు**

అణువంత
అనారోగ్యం చాలు
అందం
ఆనందం

**స్పర్శ**



అలసిన
తనువులని తట్టి లేపుతుంది
సొలసిన
హృదయాలను స్పృశిస్తుంది

**సమాధానమేది?**

సమాజం
ఓ పజిల్
జ్ఞానమే
జవాబు

